సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 02 | సంచిక : 64 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | మంగళవారం | 24.06.2025

# 48 గంటల్లోనే...

- దొంగతనం కేసును ఛేదించిన పోలీసులు
- 8.5 తులాల బంగారం, రూ.లక్ష నగదు స్వాధీనం





**జనగామ, మన చౌరాస్తా :** జనగామ మండలం వెంకిర్యాలలో ఓ ఇంట్లో జరిగిన దొంగతనం కేసును పోలీసులు 48 గంటల్లోనే ఛేదించారు. ఐదుగురు నిందితులను అరెస్టు చేయడంతో పాటు వారి నుంచి 8.5 తులా బంగారం, రూ.లక్ష నగదుతో పాటు ఆటో, బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు వివరాలను సోమవారం డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏఎస్పీ పండరీ చేతన్ నితిన్‌తో కలిసి మీడియాకు వివరించారు. జనగామకు చెందిన సామాను శివ, ప్యారాల సంపత్, ఒగ్గు మహేష్, మాదాసు శివ, కోమటి రాజా శేఖర్ ఈ ఐదుగురు వేరువేరు గ్రామాలకు చెందిన వారు. సామాను శివ పాత నేరస్తుడితో స్నేహం చేసి, మిగతా నలుగురు కూడా శివ లాగానే దొంగతనం చేయాలని ఉద్దేశంతో 19వ రాత్రి మద్యం తాగి తిరుగుతుండగా వెంకిర్యాల తూకుంబాయ్ లో తాళం వేసిన ఇల్లు కనిపించింది. తాళం పగుల గొట్టి ఇంటిలోపలికి వెళ్లి, ఇంట్లో ఉన్న బీరువాను పగలగొట్టి అందులో ఉన్న బంగారు వస్తువులు, నగదు దొంగిలించారు. బాధితుడు వాకిటి రామ కృష్ణ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించి 48 గంటల్లో నిందితులను పట్టుకున్నారు. కేసు త్వరగా దర్యాప్తు చేసిన జనగామ సీఐ దామోధర్ రెడ్డి, ఎస్సై చెన్న కేశవులు, కానిస్టేబుల్లు, కె.జితేందర్, బి. కరుణాకర్, ఎన్. సాగర్, మహేందర్, ఎండీ సల్మాన్‌లను వరంగల్ నుంచి సీపీ అభినందించారు.



# గ్రీవెన్స్‌లో వినతుల వెల్లువ




# పేదల సొంతింటి కల నేరవేర్చడమే మా లక్ష్యం

wanted

విలేకరులు కావలెను



మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way

# ఉత్సాహంగా ఒలంపిక్ రన్

జనగామ, మన చౌరాస్తా : యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఒలంపిక్ రన్ ఉత్సాహంగా సాగింది. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్ పచ్చ జెండా ఊపి ఈ రన్ ప్రారంభించారు. ఉదయం 7 గంటలకు నెహ్రూ పార్క్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ఈ రన్ కొనసాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి వెంకట్ రెడ్డితో పాటు సీఐ దామోదర్ రెడ్డి, యువజన క్రీడల శాఖ, పోలీసు శాఖ, మున్సిపల్ శాఖ, సిబ్బంది, జనగామ జిల్లా క్రీడా అసోసియేషన్ సభ్యులు జి.మనోజ్ కుమార్, కే.హనుమంతరావు, గోర్ సింగ్, రవి, అబ్బాస్, రంజిత్, సురేష్ , రాజు, గుణ వర్ధన్, యువత, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి శ్రీసాయి



చంద్ర ఫౌండేషన్ చైర్మన్ ఇరుగు సిద్దులు, బి.వెంకటేశ్వర్లు టీ షర్ట్స్ అందించారు.



2 మన చౌరాస్తా

Mana Chourasta 24.06.2025 మంగళవారం



# ప్రజాసమస్యలను పరిష్కరించాలి

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ, మన చౌరాస్తా : ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్ డే పురస్కరించుకుని కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్‌తో కలిసి ప్రజల వద్ద నుంచి విజ్ఞాపన లను స్వీకరించారు. ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులకు పంపించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

రఘునాథపల్లి మండలం అశ్వరావుపల్లి గ్రామానికి చెందిన సరగండ్ల రంజిత్ తల్లిదండ్రులు చనిపోవడంతో నానమ్మ దగ్గర ఉండి పదవ తరగతి వరకు చదువుకున్నానని, నానమ్మ కూడా చనిపోవడంతో ఒంటరి వాడిగా మిగిలానని, ఉన్నత విద్య (ఇంటర్) చదివేందుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి అందించాడు.

నర్మెట్ట మండలం సూర్యబండ తండా కు చెందిన కేలోత్ అనిత, భర్త రవి దరఖాస్తు అందిస్తూ తమకు ఇల్లు లేదని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు.

జనగామలోని రైతులకు వ్యవసాయంలో సాంకేతిక విజ్ఞానం అవసరముందని, అందుకు నూతన వంగడాలపై అవగాహన కల్పించేందుకు కృషి



విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయాల్సిందిగా రైతులు ఎం.యాదగిరి, రామకృష్ణ, భూక్య చందు నాయక్ విజ్ఞాపన అందించారు.

జనగామ మున్సిపాలిటీ లో హనుమకొండ రోడ్ లోని సర్వే నెం.56 వెంచర్ పై కోర్టు కేసు కొట్టివేశారని, ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు అనుమతించాలని సొసైటీ అధ్యక్షుడు నానాజీ, ఇండ్ల పట్టా దారులు వీర్ రెడ్డి, నరసమ్మ తదితరులు విజ్ఞప్తి అందజేశారు.

గ్రీవెన్స్ అనంతరం వివిధ అంశాలపైన కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రగతి సాధించాలన్నారు. భూ భారతి కింద స్వీకరించిన దరఖాస్తులను 100 శాతం పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పెరగాల్సిన అవసరం ఉందన్నారు. రైతులకు రైతు భరోసా నిధులు జమ అయ్యాయని, ఫెర్టిలైజర్స్ కోసం రైతులు షాపులకు వస్తున్నందున నకిలీ విత్తనాల అమ్మకం జరగకుండా అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలన్నారు. సీజనల్ వ్యాధులపై గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా తాగునీటి పైన దృష్టి పెట్టాలని, ఇండ్లలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. అలాగే దోమల నివారణకు ఫాగింగ్ కు చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నపిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, మున్సిపాలిటీలో సంబంధిత అధికారులు శానిటేషన్ నిర్వహణను పక్కాగా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమంత్ నాయక్, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీఓలు గోపిరామ్, డి.ఎస్.వెంకన్న, డి.ఆర్.డి.ఓ.వసంత, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



# మొక్కలు నాటిన బీజేపీ నాయకులు

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పాత బస్టాండ్ వద్ద డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించి మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారాణి బిజెపి సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు సురేష్‌గౌడ్ బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నర్ర మహేందర్రెడ్డి సీనియర్ నాయకులు పోతుగంటి రాందాస్, ముచ్చంతుల సిద్ధారెడ్డి, కాశెట్టి పాండు, మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు,నాయకులు వడ్లకొండ వెంకటేశం, నిమ్మ మహేందర్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి ఆవుల అజిత్ యాదవ్, చల్ల బాల్ రెడ్డి, బయ్యారపు యాదగిరి, కుర్రారం బాల్ నరసయ్య, ఎండి షాదుల్లా, బింగి శ్రీనివాస్, ఆకుల శివయ్య, ఆకుల దినేష్, గుంటి రాములు, కాతోజి సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ క్రీడ సంబురాల పోస్టర్ ఆవిష్కరణ

**జనగామ, మన చౌరాస్తా :** సోషల్ వాయిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో తెలంగాణ క్రీడా సంబురాలు పోస్టర్‌ను కలెక్టర్ రిజ్వాన్ బాషా, అడిషనల్ కలెక్టర్లు రోహిత్ సింగ్, పింకేష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ వాలీబాల్ క్రీడలో గెలుపొందిన వారు మొదటి బహుమతిగా లక్ష రూపాయలు పొందవచ్చునని ప్రకటించిన ఈ వాలీబాల్ టోర్నమెంట్ కు ఎంట్రీ ఫీజుగా రూ.500 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. యువత చెడు మార్గాన్ని విడనాడి సన్మార్గంలో పయనించేందుకు సమాజంలో రాణించేందుకు క్రీడలను ఎక్కువగా ఉపయోగించుకోవాలన్నారు. మాదకద్రవ్యాలను సమాజం నుంచి పారద్రోలేందుకు క్రీడలను ఉపయోగించుకోవాలన్నారు. యువత భవిష్యత్తును కాపాడుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, సోషల్ వాయిస్ ఫౌండేషన్ అధ్యక్షుడు మంగళంపల్లి రాజు, సభ్యులు నల్ల రాహుల్, కౌశిక్, ఆసర్ల సుభాష్, గన్ను కార్తీక్, బిట్ల చిన్న, చిటుకుల అశోక్, బియ్య అశోక్, ఆర ఫౌండేషన్ అధ్యక్షుడు కొండ్ర ప్రవీణ్ పాల్గొన్నారు.

# పల్లాకు జనగామ నాయకుల పరామర్శ



**జనగామ, మన చౌరాస్తా :** ఇటీవల ప్రమాదానికి గురైై, శస్త్ర చికిత్స అనంతరం హైదరాబాద్ లో విశ్రాంతి తీసుకుంటున్న జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డిని జనగామ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో నాయకులు బండ యాదగిరి రెడ్డి, మామిడాల రాజు, ఉల్లెంగుల సందీప్, దామెర రాజు చెన్నూరి నవీన్ ఉన్నారు.

# బిర్రు ఇస్తారికి సన్మానం



**జనగామ, మన చౌరాస్తా :** చేనేత మహిళా ప్రావిణ్య శిక్షణ కార్యక్రమం భాగంగా ఎల్లంలో సృజన సూచన సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగ రత్న సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బిర్రు ఇస్తారిని బ్రేక్ ఏడిఎల్ గణేషన్ ఘనంగా సన్మానించారు. జనగామ పీజీ కాలేజ్, ఏటీసీ రావడానికి ఎంతగానో జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులను చుట్టూ తిరిగిన తీరును ఆయన కొనియాడారు. కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు ఆసుల మల్లేష్, తదితరులు అధికారులు పాల్గొన్నారు.





# సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యం

## మార్కెట్ చైర్మన్ శివరాజ్

జనగామ, మన చౌరాస్తా : పేదల సొంతిటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని జనగామ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అన్నారు. సోమవారం జనగామ మండలం పెద్దపహాడ్, సిద్ధెంకి గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోశారు. ఈ సందర్భంగా శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెరుగు బాలరాజు, సేవాదళ్ నాయకులు సుంకరి శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ నామాల శ్రీనివాస్, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు బడికే కృష్ణ స్వామి, పెద్దపహాడ్, సిద్ధంకి కాంగ్రెస్ అధ్యక్షులు జడల మల్లేష్, వడ్లకొండ బిక్షపతి, సీనియర్ నాయకులు గుండా శ్రీధర్ రెడ్డి, యూత్ అధ్యక్షులు కొలనుపాక కరుణాకర్, సోషల్ మీడియా కన్వీనర్ రాజు, నాయకులు నామాల భిక్షపతి, బీదాని శివకుమార్, మడిపల్లి బాబు, గాజుల రాజు యాదవ్, గోదాల కనకరాజు యాదవ్, సుంకరి నర్సిరెడ్డి, బీదని మల్లేశం, సుంకరి వెంకటరెడ్డి, పెద్దపాటి బాల కుమార్, సల్ల ఉమేష్, ముస్తాల కనకరాజు, చెన్నూరు మహేష్, కొండల్ రెడ్డి, అంజిరెడ్డి, గాజుల నవీన్ యాదవ్, రాజు, రాజేష్, రమేష్ పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగులకు పాత పద్ధతిలోనే పెన్షన్ ఇవ్వాలి

**జనగామ, మన చౌరాస్తా :** పాత పెన్షన్ పథకం స్థానంలో కొత్త పెన్షన్ పద్ధతి ప్రవేశపెట్టి పదవీ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగులకు వచ్చే పెన్షన్ కు ఎసరు పెట్టేందుకు కేంద్రం ప్రయత్నం చేస్తోందని జనగామ జిల్లా రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు ఎన్.మహేందర్ రెడ్డి ఆరోపించారు. కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సోమవారం సంఘం ఆధ్వర్యంలో గ్రీవెన్స్‌లో పాత పద్ధతిలోనే పెన్షన్ ఇవ్వాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రం ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఫైనాన్స్ బిల్లులో చేర్చి అకస్మాత్తుగా కొత్త పెన్షన్




చట్టం తేవడం సరికాదన్నారు. దేశంలోని అందరూ రిటైర్డ్ ఉద్యోగస్తుల పాలిటి ఆశనిపాతంలా మారిందని, వివిధ రకాలైన పెన్షనర్ అసోసియేషన్ లందరూ కలిసి ఓకే జాక్ గా ఏర్పడి ప్రధాని మోడీకి తమ తమ జిల్లాలోని కలెక్టర్ల ద్వారా నిరసన మెమోరాండంను అందజేసినట్టు తెలిసారు. కార్యక్రమంలో జిల్లా యూనిట్ అధ్యక్షులు కే మహబూబ్ రెడ్డి, కార్యదర్శి జగదీశ్వరాచారి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు తమ్మిశెట్టి మల్లికార్జున్, కార్యవర్గ సభ్యులు శోభ, హేమలత, విమలాదేవి, రాష్ట్ర మాజీ బాధ్యులు యాదవ రెడ్డి, కే.బాలయ్య, మాజీ అధ్యక్షుడు బిక్షపతి, రామన్న, రియాజ్, విజయకుమార్, అఫ్జల్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటి నంబర్లు వేయాలి

## సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పట్టణంలో మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారులు నిర్మించుకున్న ఇండ్లకు ఇంటి నంబర్లు వేసి కనీస సౌకర్యాలు కల్పించాలని సీపీఎం జనగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ రిజ్వాన్ బాషాకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ మాట్లాడుతూ లబ్ధిదారులు జనరల్ బాడీ తీర్మానం డేటా కలెక్టర్‌కు ఇచ్చినట్టు తెలిపారు. 2012- 13లో గత కాంగ్రెస్ ప్రభుత్వం జనగాం పట్టణంలోని నిరుపేదలకు 1,14 4 పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి పట్టాలు ఇచ్చిందన్నారు. పేదలు అనేక ఇబ్బందులు పడి ఇంటి నిర్మాణం చేసుకున్నారని తెలిపారు. కానీ గత ప్రభుత్వంలోని ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అన్యాయం చేస్తూ వారి సమస్యను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కనీస సౌకర్యాలు కల్పించి పేదలను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి కమిటీ సభ్యులు దామెర అబ్రహం లింకన్, మాదాసి సుధాకర్, తిమోతి తదితరులు పాల్గొన్నారు.



# గొల్లకురుమలకు గొర్రెల పంపిణీ చేయాలి

జనగామ, మన చౌరాస్తా : జనగామ గొర్రెల మేకల పెంపకందారుల సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మల్లన్నగుడి వద్ద ఉలిగిల్ల చంద్రయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సంఘం జిల్లా అధ్యక్షుడు మోటే దేవేందర్ హాజరై మాట్లాడుతూ జనగామ టౌన్ లో గొర్రెల మేకల పెంపకందారుల సంఘం సోసైటీ ఉన్నదని, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పక్కనే ఉన్న బోనగిరి టౌన్, వరంగల్ టౌన్, హన్మకొండ టౌన్లలో ఉన్న గొల్ల కురుమలకు గొర్రెల పంపిణి చేశారని, కానీ జనగామ టౌన్ లో గొల్ల కురుమలకు మాత్రం ఇవ్వలేదన్నారు. ఈ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి సోసైటీ సభ్యునికి రెండు లక్షల రూపాయలు గొర్రెలు కొనుగోలు కోసం నగదు బదిలీ ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. జనగామ పట్టణంలో ఉన్న గొల్లకురుమలందరికి (నగదు బదిలీ) గొర్రెల పంపిణీ చేయాలని కోరారు. ప్రమాదశాత్తు చనిపోయిన గొర్రెల కాపరులకు రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా వర్తింపజేయాలని, 50 సంవత్సరాలు దాటిన గొల్లకురుమలకు నెలకు రూ.5 వేల పింఛన్ ఇవ్వాలని కోరారు.